మహాలక్ష్మిగా రాజరాజేశ్వరి దేవి

మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరో రోజు అమ్మవారు మహాలక్ష్మీ దేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమార్చన చేశారు. దంపతులు హోమంలో పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. వద్యావత్ సంధ్య రాజు దంపతు



కాంగ్రెస్‌దే అధికారం

- పథకాల అమలులో అర్హులకు అన్యాయం
- హామీలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ విఫలం

మహేశ్వరం: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాతరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని సుభాన్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లూరు రాజు ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హత కలిగిన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 75 గజాల ఇంటి స్థలాలు, దళిత బంధు, బీసీ బంధు ఇవ్వకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకే ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇప్పటి వరకు కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయలేదని మండిపడ్డారు. అమలు కాని హామీలతో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ బీఆర్ఎస్‌పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఈసారి కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిని ఓడించి మహేశ్వరంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తంచేశారు. బీఆర్ఎస్, బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు త్వరలోనే భారీ ఎత్తున కాంగ్రెస్‌లో చేరుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బొల్లు శ్రీనివాస్ యాదవ్, బొల్లు కుమార్ యాదవ్, ఎం.మల్లేశ్, రాజుసింగ్, దయాకర్, కృష్ణ, మల్లేశ్ తదితరులు ఉన్నారు. బడంగ్‌పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిగురింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, తిరుపతిరెడ్డి,శివ, రాజు పాల్గొన్నారు.



పారిజాతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న సుభాన్‌పూర్ యువకులు

మైనార్టీల సంక్షేమానికి కృషి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కార్తీక్‌రెడ్డి

మహేశ్వరం: మైనార్టీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం కృషి చేస్తోందని బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రంలో హజరత్ కమాల్ రహమతుళ్లే దర్గా ఉర్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. మంత్రి సబితారెడ్డి మైనార్టీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతకు ముందు కార్తీక్‌రెడ్డి దర్గాలో ఉర్సు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంఏ.సమీర్, మినాజ్‌పటేల్, ఆదిల్ అలీ, అజాం, సలీంఖాన్, ఎంఏ.సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పూర్తి విశ్వాసం

డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

మీర్‌పేట: కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడ అంబేడ్కర్‌నగర్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించడం జరిగిందని, ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో హస్తం గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మీర్‌పేట అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి, నాయకులు కందాళ బాబు, చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, దేవగోని కృష్ణ, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌నగర్‌లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తున్న చల్లా నర్సింహారెడ్డి







నేడు సర్వసభ్య సమావేశం

కందుకూరు: కందుకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఎంపీపీ మంద జ్యోతిపాండు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకట్రాములు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైయ్యే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

పాదయాత్రకు ‘చిగురింత’ మద్దతు

బడంగ్‌పేట్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేపట్టిన పాదయాత్రకు బడంగ్‌పేట నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి కాంగ్రెస్ తరుపున మద్దతు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగను శాలువతో సన్మానించారు. ఈఅ కార్యక్రమంలో కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, జంగయ్య, శ్రీరాములు, అంజయ్య, ఉమేశ్ తదితరులున్నారు.

అభివృద్ధికే తొలిఓటు

మంత్రి సబితారెడ్డి



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువత

కందుకూరు: నూతనంగా ఓటు హక్కు వచ్చిన వారు తొలి ఓటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కే వేయాలని మంత్రి సబితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని సార్లరావులపల్లిలో కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువకులు పలువురు శుక్రవారం సర్పంచ్ రజితప్రవీణ్‌నాయక్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు బాలునాయక్ ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతతూ ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. కలిసికట్టుగా పని చేస్తూ బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీరామ్, యూత్ ప్రెసిడెంట్ గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.









